క్లుప్తంగా

కస్తూర్బా గాంధీకి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు, డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి

తిరుపతి కల్చరల్: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు గురువారం కస్తూర్బా గాంధీకి ఘన నివాళులర్పించారు. కస్తూర్బా గాంధీ 155వ జయంతి వేడుకలను ట్రస్ట్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంకు డైరెక్టర్‌కు అవార్డు



న్యూఢిల్లీలో అవార్డు అందుకున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్ హేమలత

తిరుపతి(అలిపిరి): న్యూఢిల్లీలోని నేషనల్ కో–ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా నుంచి లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి రావాలని తిరుపతిలోని టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకునకు ఆహ్వానం అందింది. ఆహ్వానం మేరకు టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు తరపున డైరెక్టర్, టీటీడీ పద్మావతి ఉమెన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు హేమలత న్యూ ఢిల్లీకి వెళ్లారు. ఇండియా వేస్‌లో లీడర్‌షిప్ ప్రోగ్రాంలో పాల్గొని టీటీడీ ఉద్యోగులకు, బ్యాంకుకు చేసిన సేవలకు గాను బెస్ట్ ఉమెన్ లీడర్‌గా అవార్డు(సర్టిఫికెట్) అందుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ కేర్ అనురాధ, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవితోపాటు టీటీడీ పద్మావతి మహిళా అసోసియేషన్, ఎంప్లాయిస్ బ్యాంక్ ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలకు మజ్జిగ పంపిణీ



ఈద్గా మైదానంలో ముస్లింలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

తిరుపతి కల్చరల్: హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు చిల్లీస్ అధినేత అంజి ఆధ్వర్యంలో గురువారం ఈద్గా మైదానంలో ముస్లింలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రంజాన్ మాసం సందర్భంగా 30 రోజుల ఉపవాసం అనంతరం పవిత్ర ప్రార్థనలను ఆచరించిన ముస్లింలకు సుమారు పదివేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కల్చరల్: టీఎంసీ రోడ్డు, డీబీఆర్ హాస్పిటల్ వెనుకనున్న యాలమూరి పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను గురువారం రాత్రి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో సరికొత్త అనుభూతిని కలిగించే విధంగా 200 అడుగులకుపైగా అతి పెద్ద చేప ముఖ్యద్వారంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశాన్నారు. వీవీ. లక్ష్మి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, యాలమూరి శ్రీనివాసులు, యాలమూరి నరేంద్ర, పులిగోరు బుజ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యప్రభపై లోకాభిరాముడి విలాసం



సూర్యప్రభపై దర్శనమిస్తున్న రాములవారు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువై లోకాభిరాముడు తేజోవిలాసంతో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ వేడుకగా నిర్వహించారు. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

కూటమికి ప్రజల మడత ఖాయం

- ప్రజా సంక్షేమమే పరమావధిగా జగనన్న పాలన
- చంద్రబాబు అబద్ధాలు, మాయమాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరు
- తిరుపతి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



ఆటోనగర్ ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: దేశ రాజకీయ చరిత్రలో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా ప్రజాసంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 02, 04 డివిజన్లలో గురువారం కార్పొరేటర్ ఉమా అజయ్, అజయ్‌కుమార్, చింతలచేను గోపి ఆధ్వర్యంలో మేయర్ డాక్టర్ శిరీషతో కరుణాకరరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ వార్డుల్లో ప్రజలు అడుగడుగునా హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. గజమాలలతో సత్కరించారు. జై జగన్.. జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపాయన్నారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.3.45 లక్షల కోట్లను నేరుగా పేద ప్రజల ఖాతాల్లోకి వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని పేర్కొన్నారు. జగనన్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా జగనన్నను తిరిగి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసగించేందుకు వస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చెప్పే మాయమాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలను రాష్ట్ర ప్రజలు మడతపెట్టి మూలనపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

అభినయ్‌కు ప్రజల మద్దతు

జగనన్న సహకారంతో గత 40ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా రూ.1700 కోట్లతో తిరుపతిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఘనత భూమన అభినయ్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి తెలిపారు. 22మాస్టర్ ప్లాన్ రోడ్లు తిరుపతి ప్రజలతో పాటు శ్రీవారి భక్తులకు స్వర్గధామంగా మారాయని తెలిపారు. 22ఏ రద్దుతో 8వేల కుటుంబాల్లో వెలుగులు నింపామని గుర్తు చేశారు. అందరిలా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడంలేదని, తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. తిరుపతిలో జరిగిన ప్రతి అభివృద్ధిని నగర ప్రజలు కళ్లారా చూశారని, ప్రజలంతా అభినయ్‌ని హక్కున చేర్చుకుని ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, కంకణాల రమేష్, బొమ్మగుంట రవి, టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, లడ్డు భాస్కర్, ఆరణి సంధ్య, దూది కుమారి, వెంకటరెడ్డి, పార్టీ నాయకులు తాల్లూరి ప్రసాద్, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పెరుగు బాబూయాదవ్, బొగ్గుల వెంకటేష్, శివ, శ్యామల, మంజుల, శారద, వంశీ, కార్తీక్, రాజ్‌కుమార్, నాగేంద్ర, దాస్‌నాయుడు, ఆదయ్, వినోద్ పాల్గొన్నారు.



కరుణాకరరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

అభివృద్ధికి బ్రహ్మరథం



శెట్టిపలి ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

- రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి ఆదరించండి
- వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతిలో ప్రజాసంక్షేమమే పరమావధిగా, అభివృద్ధే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమిస్తూ దేశంలోనే అగ్రగామి నగరంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్న యువ నాయకుడు భూమన అభినయ్‌రెడ్డికి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు. ఆత్మీయ సమావేశాల పేరుతో తమ ఇంటి బిడ్డగా అక్కున చేర్చుకుంటున్నారు. తిరుపతి శెట్టిపల్లి గ్రామంలో బత్తినబాబు, కార్పొరేటర్ దూది కుమారి ఆధ్వర్యంలో భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై తిరుపతి నగరంలోని వివిధ కుల సంఘాల నాయకులు, అసోసియేషన్లు, ఐటీ రంగ సంస్థల ఉద్యోగులు, టీటీడీ, ప్రభుత్వ, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులతోపాటు మహిళలు సైతం స్వచ్ఛందంగా ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేసి అభినయ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుతూ హారతులు పడుతున్నారు. తిరుపతి అభివృద్ధి ప్రదాతగా ఇప్పటికే నగర ప్రజల మనసులో ఆయన సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. ఆత్మీయ సమావేశాల్లో స్థానికులు మాట్లాడుతూ ఇన్నేళ్లల్లో తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేసిన నాయకుడేలేడన్నారు. అతి చిన్న వయసులోనే పెద్ద ఆలోచనలతో ఇప్పుడే ఇంతగా అభివృద్ధి చేశావంటే ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తావన్న నమ్మకం తమకుందని, రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకోవడానికి తామంతా సిద్ధమంటున్నారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోనే పుట్టి పెరిగిన బిడ్డగా నగరవాసులకు మంచి చేయాలన్న ఆలోచన, అభివృద్ధి చేయాలన్న తపనతో రాత్రింబవళ్లు శ్రమించి అభివృద్ధి చేశానన్నారు. అనేక విధాలుగా అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడగుతున్నానన్నారు. కో–ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, రామకృష్ణ, బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.



తిరుపతి 33వ డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

పూలేకి ఘన నివాళి

తిరుపతి గాంధీరోడ్: తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఎస్పీ కార్యాలయంలో గురువారం పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకులు తిరుపతి బాలాజీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండాల గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ తొలిసారి బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో పూలే ఉన్నారన్నారు. నాయకులు ముని సుబ్రహ్మణ్యం, పెనుబాల చంద్రశేఖర్, సామంచి శ్రీనివాస్, మల్ల కుప్పం శేఖర్, నాదముని, విద్వాన్ కస్పా, పద్మనాభం శంభోల పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

ఆపస్ ఆధ్వర్యంలో..

తిరుపతి ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఆపస్) ఆధ్వర్యంలో గురువారం బాలాజీకాలనీలోని పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ, తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజ, సాంబిరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ దేవరాజులు, దాము తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నివాళులర్పిస్తున్న ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ తదితరులు

అణగారిన వర్గాల కరదీపిక పూలే

తిరుపతి కల్చరల్: సమాజంలోని అసమానతలను సహన ఉద్యమంతో నిర్మూలనకు కృషి చేసి అణగారిన వర్గాలకు జ్యోతీరావ్ పూలే ఓ కరదీపికగా నిలిచారని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతీరావ్ పూలే 197 జయంతి వేడుకలు తిరుపతి బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జ్యోతీరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతలైన నిమ్న కులాలపై అగ్ర కులాలు చేస్తున్న దాష్టీకానికి వ్యతిరేకంగా వెలుగు రవ్వ రూపంలో బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని తెలిపారు. అన్నారు. నవతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన పూలే అని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, ఆర్‌డీవో పెంచల్ కిషోర్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య హాజరై జ్యోతీరావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



జ్యోతీ రావ్ పూలేకి నివాళులర్పిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్ఆర్ సీపీ నేతలు

ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నివాళి

బీసీ, ఎస్టీ,ఎస్సీ సంఘాల నేతలతో పాటు కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, సీపీఐ, సీపీఎం, వన్నెకుల క్షత్రియ, కుమ్మరి, రజక, టీడీపీ, జనసేన, బీజేపీ రాజకీయ పార్టీ నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే కృషిని కొనియాడారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో పూలేకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీసీ సంఘర్షణ సమితి నేతలు బుసగాని లక్ష్మయ్య, అక్కినపల్లి లక్ష్మయ్య, అశోక్‌సామ్రాట్ యాదవ్, కట్టమంచి చంద్రబాబు, గుండ్లూరు వెంకటరమణ, డాక్టర్ మస్తానమ్మ, సాకం ప్రభాకర్, కేశవులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య, ఎ.సుబ్రమణ్యం, సీపీఐ నేతలు రామానాయుడు, రాధాకృష్ణ, బాల, నాగరాజు, రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎం నేతలు వి.నాగరాజు, కందారపు మురళి, జయచంద్ర, సాయిలక్ష్మి తదితరులు నివాళులర్పించారు.

టీటీడీ ఉద్యోగుల ఆధ్వర్యంలో...

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావ్ పూలే అని టీటీడీ ఉద్యోగులు అభివర్ణించారు. టీటీడీ ఆధ్వర్యంలో పూలే 197వ జయంతి వేడుకలు గురువారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, స్నేహలత, దేవేంద్రబాబు, టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, బీసీ నేతలు



జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర



మహతిలో పూలే జయంతి వేడుకలను ప్రారంభిస్తున్న టీటీడీ అధికారులు, ఉద్యోగులు

వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం

తిరుపతి(అలిపిరి): ప్రతిఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సత్య నగేష్ తెలిపారు. గురువారం తిరుపతి శ్వేత భవనంలో టీటీడీ ఉద్యోగులకు రెండు రోజులపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులు పలు సందర్భాల్లో పని ఒత్తిడికి గురవుతుంటారని.. ఆ ఒత్తిడిని తగ్గించేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలు వంటి వాటిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో టీటీడీ ఉద్యోగులకు శిక్షణ అందించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్వేత సంచాలకులు భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి

అంబరాన్నంటిన రంజాన్ సంబరాలు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



ఈద్గా మైదానంలో ప్రార్థనల్లో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: పరమ పవిత్రమైన రంజాన్ సంబరాలు గురువారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లింలు రంజాన్ వేడుకలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగానున్న ఈద్గా, దర్గాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ముస్లింల సామూహిక ప్రార్థనలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు రాజకీయ ప్రతినిధులు, ప్రముఖులు సామూహిక నమాజ్ ప్రాంతాలకు చేరుకున్నారు. సామూహికంగా ఈద్గా మైదానాల్లో, మసీదుల్లో ప్రార్థనలు చేసి ఆందోత్సాహాలతో ఆప్యాయతను పంచుతూ ఆలింగనాలతో ఈద్ ముబారక్ తెలుపుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తిరుపతి ఎస్వీయూ సమీపంలోనున్న ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనలను ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించారరు. ఈ కార్యక్రమానికి డెప్యూటీ మేయర్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు హాజరై ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఖాజా సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ, ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే బాబు, మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఇమ్రాన్, ఇమామ్, మహ్మద్ రఫీ, షాదీమహల్ చైర్మన్ గఫూర్, ముస్లిం జేఏసీ చైర్మన్ ముర్తూజా, ముస్లిం పెద్దలు, ముత్తవల్లీలు, కార్పొరేటర్లు, వైఎస్ఆ ర్‌సీపీ నేతలు, పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ముస్లింలు అత్యంత పవిత్రతతో, నియమ నిష్ఠలతో జరుపుకునే పరమ పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఈద్గా మైదానంలో ముస్లింల రంజాన్ సామూహిక ప్రార్థనలకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హిందూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో రంజాన్ పండుగ అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారన్నారు. తిరుపతి మత సహనానికి ప్రతీక అని తెలిపారు. రంజాన్ రోజున వేలాది మంది ముస్లింలు హిందువులతో కలిసి సందడి చేయడం భిన్నంగా, ఐక్యతకు చిహ్నంగా నిలిచిందన్నారు.





చిన్నారులతో భూమన అభినయ్‌రెడ్డి, ఈద్గా మైదానానికి వచ్చిన కూటమి అభ్యర్థిని పలకరిస్తున్న వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఆ పార్టీ ఇతర నాయకులు



ఈద్గా మైదానం వద్ద పోలీసుల తనిఖీలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ముస్లింలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు చంద్రగిరి నియోజకవర్గంవ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లింలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు. రెడ్డివారిపల్లి ఈద్గా మైదానం చేరుకున్న తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకుముందు ముస్లింలు మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.. షాల్, టోపీతో సత్కరించారు. ముస్లింలతో పరస్పరం ఆలింగనం చేసుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరినీ చేతిలో చేయి వేసి పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. మానవాళికి క్రమశిక్షణ, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగ రంజాన్ అని కొనియాడారు. మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా రంజాన్ వేడుకల్లో కలిసి మెలసి పాల్గొంటామని తెలియజేశారు. సీఎం జగనన్న ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా చంద్రగిరిలో రూ.1.66 కోట్లతో షాదీ మహల్ నిర్మాణం శరవేగంగా సాగుతోందన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. చంద్రగిరిలోని 16 వేల ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏటా రంజాన్ కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సారి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాధ్యం కాలేదన్నారు. అలాగే 75 మసీదుల్లోని మత గురువులకు తగిన గౌరవం ఇచ్చామన్నారు. ముస్లింలకు ఏ అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే తమ బతుకులకు భరోసాగా ఉంటుందని, ఆయనే సీఎం కావాలని ముస్లింలు ముక్తకంఠంతో కోరారు. 2024 ఎన్నికల్లో సీఎం జగనన్నను, చంద్రగిరి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ముస్లిం పెద్దలు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ముతవల్లి జర్‌బహార్, మత పెద్దలు పేషిమామ్, కాలేషా, ముతవల్లి షేక్ యతీంషా, పేషిమామ్ ఇందాదుల్ హక్, డాక్టర్ అలీ, రహమతుల్లా, మునీర్, అలీబేగ్, షేక్ సేటు, సోను, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సాయినగర్ సర్పంచ్‌కు మాతృ వియోగం



గంగులమ్మకు నివాళులర్పిస్తున్న తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్: సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ బి.వి.రమణకు మాతృ వియోగం కలిగింది. గురువారం వేకువజామున ఆయన తల్లి గంగులమ్మ(83) ఆకస్మికంగా మృతి చెందారు. తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రమణ, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అమ్మవారి సేవలో ఎన్నికల ప్రధానాధికారి



తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని గురువారం రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్‌కు అవార్డు



న్యూఢిల్లీలో అవార్డు అందుకున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్ హేమలత

తిరుపతి(అలిపిరి): న్యూఢిల్లీలోని నేషనల్ కో–ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా నుంచి లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి రావాలని తిరుపతిలోని టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకునకు ఆహ్వానం అందింది. ఆహ్వానం మేరకు టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు తరఫున డైరెక్టర్, టీటీడీ పద్మావతి ఉమెన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు హేమలత న్యూ ఢిల్లీకి వెళ్లారు. ఇండియా వేస్‌లో లీడర్‌షిప్ ప్రోగ్రాంలో పాల్గొని టీటీడీ ఉద్యోగులకు, బ్యాంకుకు చేసిన సేవలకు గాను బెస్ట్ ఉమెన్ లీడర్‌గా అవార్డు(సర్టిఫికెట్) అందుకున్నారు. ఈ సంద ర్భంగా జనరల్ సెక్రటరీ కేర్ అనురాధ, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవితోపాటు టీటీడీ పద్మా వతి మహిళా అసోసియేషన్, ఎంప్లాయిస్ బ్యాంక్ ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యప్రభపై లోకాభిరాముడి విలాసం



సూర్యప్రభపై దర్శనమిస్తున్న రాములవారు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువై లోకాభిరాముడు తేజోవిలాసంతో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ వేడుకగా నిర్వహించారు. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీకి ఘన నివాళి

తిరుపతి కల్చరల్: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు గురువారం కస్తూర్బా గాంధీకి ఘన నివాళులర్పించారు. కస్తూర్బా గాంధీ 155వ జయంతి వేడుకలను ట్రస్ట్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





రెడ్డివారిపల్లి ఈద్గా మైదానంలో ముస్లింలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి , మోహిత్‌రెడ్డికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు

- ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- పరస్పర ఆలింగనంతో ముస్లింలకు ఈద్ ముబారక్
- వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంతోనే ముస్లింలకు భరోసా
- మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలని ముక్తకంఠంతో కోరిన ముస్లింలు

చంద్రగిరి: పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు చంద్రగిరి నియోజకవర్గంవ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లింలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు. రెడ్డివారిపల్లి ఈద్గా మైదానం చేరుకున్న తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ముస్లింలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.. షాల్, టోపీతో సత్కరించారు. ముస్లింలతో పరస్పరం ఆలింగనం చేసుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరినీ చేతిలో చేయి వేసి పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. మానవాళికి క్రమశిక్షణ, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగ రంజాన్ అని కొనియాడారు. మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా రంజాన్ వేడుకల్లో కలిసి మెలసి పాల్గొంటామని తెలియజేశారు. సీఎం జగనన్న ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరిలో రూ.1.66 కోట్లతో షాదీ మహల్ నిర్మాణం శరవేగంగా సాగుతోందన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. చంద్రగిరిలోని 16 వేల ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏటా రంజాన్ కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సారి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాధ్యం కాలేదన్నారు. అలాగే 75 మసీదుల్లోని మత గురువులకు తగిన గౌరవం ఇచ్చామన్నారు. ముస్లింలకు ఏ అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే తమ బతుకులకు భరోసాగా ఉంటుందని, ఆయనే సీఎం కావాలని ముస్లింలు ముక్తకంఠంతో కోరారు. 2024 ఎన్నికల్లో సీఎం జగనన్నను, చంద్రగిరి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ముస్లిం పెద్దలు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మస్తాన్, కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ముతవల్లి జర్‌బహార్, మత పెద్దలు పేషిమామ్, కాలేషా, ముతవల్లి షేక్ యతీంషా, పేషిమామ్ ఇందాదుల్ హక్, డాక్టర్ అలీ, రహమతుల్లా, మునీర్, అలీబేగ్, షేక్ సేటు, సోను, తదితరులు పాల్గొన్నారు.



చెవిరెడ్డి మోహిత్ రెడ్డికు ఈద్ ముబారక్ తెలుపుతున్న వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ మస్తాన్

పాకాలలో రంజాన్ వేడుకలు



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మోహిత్‌రెడ్డి సోదరుడు ధ్యానేష్‌రెడ్డి

పాకాల: మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన రంజాన్ ప్రార్థనల్లో తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం ఈద్గా మైదానానికి చేరుకున్న ధ్యానేష్ రెడ్డిని మత గురువులు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు 30 రోజులుగా భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ దేవుడిపై తమకున్న భక్తిని, విశ్వాసాన్ని చూపిండం చాలా గొప్ప విష యమని కొనియాడారు. అనంతరం చిన్నారులతో కలసి ఫొటోలు దిగి కొద్దిసేపు వారితో సంతోషంగా ముచ్చటించారు. మత గురువులు ముక్తి ఫయాజ్, ముద్దసీర్, మునీర్, ఎంపీపీ లోకనాథం, షాపుద్దీన్(బేటా), ఖాదర్‌వల్లీ, రెహంతుల్లా, చిన్నూ, అఫ్రీద్, అస్రఫ్, ఎస్‌జెడ్.బాబు, అమనుల్లా, యాసానుల్లా, బషీర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

కరువు రక్కసిని తరమికొడదాం

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో కరువు రక్కసిని తరమికొట్టేందుకు అందరు సిద్ధం కావాలని తలకోన నీటి సాధన కమిటీ అధ్యక్షుడు మారేళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తలకోన అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు గాజులేరు, కప్పలేరు, వలసపల్లె ఏరు ద్వారా వృథా పోతోందన్నారు. ఈ నీటిని వాడుకోగలగితే రెండు మండలాల్లో కరువు రక్కసి కనిపించదన్నారు. 244 చెరువులు ఉండి చుక్కనీరు లేకపోవడంతో బోరుబావులు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పంటలు ఎండి పోవడం పరిస్థితి దారుణంగా మారిందన్నారు. రాజకీయాలకు అతీతంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం



ధ్యానేష్‌రెడ్డిని, మాజీ ఎమ్మెల్యేని పూలమాలలతో సత్కరించిన నాయకులు

– మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, గెలిపించండి

పాకాల: ప్రజలు మెచ్చి ఇచ్చిన అవకాశంతో పంచాయతీలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామని, వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని ఆదరించాలని, మరింత అభివృద్ధి చేస్తామని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆదినపల్లి పంచాయతీలో కొత్తూరు, కొత్తూరు ఎస్టీ కాలనీ, శంఖంపల్లి, శంఖంపల్లి దళితవాడ, ఆదినపల్లి, శ్రీనివాసపురం, తాటిమాకులపల్లి, కె.ఒడ్డేపల్లి, బీసీ కాలనీ, పాలిరెడ్డిగారిపల్లి గ్రామాల్లో మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న నాయకులు ధ్యానేష్‌రెడ్డికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. మహిళలు మంగళ హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో రచ్చబండలు, యోగా ధ్యాన మందిరాలు, సీసీ రోడ్లు, సమావేశ మందిరాలు, మెటల్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు.

మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి

మండలంలోని అన్ని పంచాయతీల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత మన ప్రభుత్వానిదేనని చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎక్కడా జరగని అభివృద్ధి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో జరిగాయని గుర్తు చేశారు. మాయమాటలు చెప్పి నమ్మించడానికి ప్రతిపక్షాల నాయకులు గుంటనక్కల్లా కాసుకుని ఉన్నారన్నారు. మాయ మాటలకు మోసపోకుండా అభివృద్ధిని ఆదరించాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, తండ్రి బాటలో ప్రజా సేవ చేసుకునేందుకు ఆయనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్ నాయుడు, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తి రెడ్డి, ఎంపీపీ లోకనాథం, ఎంపీటీసీ శ్యామల, నాయకులు లోకనాథరెడ్డి, శ్రీరాములరెడ్డి, రమేష్, బాలకృష్ణనాయుడు, అశోక్‌రెడ్డి, మోహన్‌నాయుడు, మొగిలీశ్వర్‌నాయుడు, అనిల్‌నాయుడు, గౌతమ్, లవంత్‌రెడ్డి, మాధవనాయుడు, ఈశ్వర్‌రెడ్డి, తులసీనాయుడు, ప్రభాకర్, వినోద్‌కుమార్, బాబురెడ్డి, గణపతిరెడ్డి, గణేష్, యశ్వంత్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మేలు జరిగింది.. మోహిత్‌ను ఆదరించండి



కందులవారిపల్లి పంచాయతీలో ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: 'జగనన్న ప్రభుత్వంలో ప్రజలు అందరికీ మేలు జరిగింది.. కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేరాయి. అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయునిగా, జగనన్న స్ఫూర్తితో జనం ముందుకు వచ్చిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడిపిస్తాడు' అంటూ చెవిరెడ్డి మంజుల విన్నవించారు. మండల పరిధిలోని కందులవారిపల్లి పంచాయతీలో «మీతోనే.. మీ మోహిత్ ॥ కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్‌రెడ్డిని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న విన్నపాలకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున యువత చెవిరెడ్డి మంజుల వెంట తిరుగుతూ కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు. వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు బోస్ చంద్రారెడ్డి, సేవాదళ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు పవన్ రెడ్డి, వల్లూరి కృష్ణమూర్తి నాయుడు, సాగర్, వరప్రసాద్, మోనీష్ రెడ్డి, లీలా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం

తిరుపతి(అలిపిరి): ప్రతిఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సత్య నగేష్ తెలిపారు. గురువారం తిరుపతి శ్వేత భవనంలో టీటీడీ ఉద్యోగులకు రెండు రోజులపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులు పలు సందర్భాల్లో పని ఒత్తిడికి గురవుతుంటారని.. ఆ ఒత్తిడిని తగ్గించేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలు వంటి వాటిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో టీటీడీ ఉద్యోగులకు శిక్షణ అందించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్వేత సంచాలకులు భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి

పూలేకు ఘననివాళి



పూలే చిత్రపటానికి నివాళులర్పించి నినాదాలు చేస్తున్న బీసీ నాయకులు

చంద్రగిరి: మహాత్మ జ్యోతీరావు పూలే 197వ జయంతి వేడుకలను పూలే ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో చంద్రగిరిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే సేవలను నేతలు కొనియాడారు. చంద్రగిరిలో పూలే చిత్రపటాన్ని ఉంచి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బీసీలంతా ఒకే తాటిపై ఉండి, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటముని, చంద్రశేఖర్, సీఎం కేశవులు, నరేష్‌కుమార్ నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో...

పాకాల: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్‌పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం అంబేడ్కర్ భవన్ కమిటీ అధ్యక్షుడు గుండ్లపల్లి ఆంజినేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం, కులరహిత సమాజం కోసం పాటుపడ్డ మహనీయుడు జ్యోతీరావ్‌పూలే అని కొనియాడారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ బాబ్జి విచ్చేశారు. స్థానిక చిత్తూరు రోడ్డులో జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ భవన్ కమిటీ గౌరవాధ్యక్షుడు మొగిలప్ప, ఉపాధ్యక్షుడు నాగరాజ, ప్రధాన కార్యదర్శి గణేష్, ఉపకార్యదర్శి గోపాలయ్య, కోశాధికారి శివప్రసాద్, భవన్ సభ్యులు ఆదికేశవులు, రామయ్య, కృష్ణమూర్తి, సుబ్బయ్య, శ్రీరాములు, నరేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న దళిత నాయకులు

అణగారిన వర్గాల కరదీపిక పూలే

తిరుపతి కల్చరల్: సమాజంలోని అసమానతలను సహన ఉద్యమంతో నిర్మూలనకు కృషి చేసి అణగారిన వర్గాలకు జ్యోతీరావ్ పూలే ఓ కరదీపికగా నిలిచారని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి కొనియాడారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతీరావ్ పూలే 197 జయంతి వేడుకలు తిరుపతి బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జ్యోతీరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతలైన నిమ్న కులాలపై అగ్ర కులాలు చేస్తున్న దాష్టీకానికి వ్యతిరేకంగా వెలుగు రవ్వ రూపంలో బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని తెలిపారు. అన్నారు. నవతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన పూలే అని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, ఆర్‌డీవో పెంచల్ కిషోర్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య హాజరై జ్యోతీరావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



జ్యోతీ రావ్ పూలేకి నివాళులర్పిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్ఆర్ సీపీ నేతలు

ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నివాళి

బీసీ, ఎస్టీ,ఎస్సీ సంఘాల నేతలతో పాటు కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, సీపీఐ, సీపీఎం, వన్నెకుల క్షత్రియ, కుమ్మరి, రజక, టీడీపీ, జనసేన, బీజేపీ రాజకీయ పార్టీ నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే కృషిని కొనియాడారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో పూలేకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీసీ సంఘర్షణ సమితి నేతలు బుసగాని లక్ష్మయ్య, అక్కినపల్లి లక్ష్మయ్య, అశోక్‌సామ్రాట్ యాదవ్, కట్టమంచి చంద్రబాబు, గుండ్లూరు వెంకటరమణ, డాక్టర్ మస్తానమ్మ, సాకం ప్రభాకర్, కేశవులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య, ఎ.సుబ్రమణ్యం, సీపీఐ నేతలు రామానాయుడు, రాధాకృష్ణ, బాల, నాగరాజు, రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎం నేతలు వి.నాగరాజు, కందారపు మురళి, జయచంద్ర, సాయిలక్ష్మి తదితరులు నివాళులర్పించారు.

టీటీడీ ఉద్యోగుల ఆధ్వర్యంలో...

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావ్ పూలే అని టీటీడీ ఉద్యోగులు అభివర్ణించారు. టీటీడీ ఆధ్వర్యంలో పూలే 197వ జయంతి వేడుకలు గురువారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, స్నేహలత, దేవేంద్రబాబు, టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, బీసీ నేతలు



జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర



మహతిలో పూలే జయంతి వేడుకలను ప్రారంభిస్తున్న టీటీడీ అధికారులు, ఉద్యోగులు